

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 22-2-2026 | పేజీలు : 10

## స్థానికులకు ఉపాధి కల్పన కోసమే అందోలులో

# పరిశ్రమలకు ఊతం



-మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు యాజమాన్యాలు ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తాం

-ఆర్ ఆర్ డి డిస్టలరీ ప్రారంభోత్సవం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ


-పరిసర గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించిన కంపెనీ యాజమాన్యాన్ని అభినందించిన మంత్రి

2లో




బాలుర పాఠశాలలో కలుషిత అంబలితో

# విద్యార్థులకు అస్వస్థత



ఆస్పత్రిలో చికిత్స పర్యవేక్షించిన డీఈవో విజయ,,,..

విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం జిల్లా విద్యాధికారి విజయ



5లో

# నమ్మి మోసపోవద్దు

ప్లాట్లు కొన్నోళ్లవారి సొమ్ము బూడిదిలో పన్నీరు అవుతుంది.

అంతా బోగస్.. ఎడారిలోని ఓఎస్సీ మాదిరిగా కనుకట్టు కథలు. నారాయణఖేడ్ పరిసర ప్రాంతాల్లో వెలుస్తున్న వేయించర్ల పరిస్థితి



## రాష్ట్ర మంత్రి,ప్రముఖులను మర్యాద పూర్వకముగా కలిసిన జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్

జహీరాబాద్, ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన మహ్మద్ యునూస్ శనివారం హైదరాబాద్‌లో పలువురు రాష్ట్ర స్థాయి నేతలను, ప్రజాప్రతి నిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ని వారి నివాసంలో కలిసిన చైర్మన్, అనంతరం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్, టీప్రీస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా॥ సిద్దం ఉజ్వల్‌రెడ్డి ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యునూస్ ని నాయకులు అభినందిస్తూ, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగా అరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్‌రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన -సీమంతం కార్యక్రమాలు

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; పెద్ద శంకరంపేట మండలం రామోజీపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అన్నప్రాసన, సీమంతం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు, గర్భిణీ స్త్రీల శ్రేయస్సు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా తల్లులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీశైల హాజరై మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వార్డ్ సభ్యులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించగా, గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి ఆశీర్వదించారు. పిల్లల తల్లులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏఎల్ఎంసీ కమిటీని సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. అంగన్‌వాడీ విధి నియమాలను పరిశీలించడం, కేంద్రం పనితీరును పర్యవేక్షించడం వంటి బాధ్యతలను ఈ కమిటీ వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, హేమలత గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్థానికులకు ఉపాధి కల్పన కోసమే అందోలులో పరిశ్రమలకు ఊతం

అందోలు, ఫిబ్రవరి21, (ప్రజాజ్యోతి): అందోల్ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కు కృషి చేస్తున్నామని ఆర్ ఆర్ డి డిస్టలరీ ప్రారంభోత్సవం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ డి డిస్టలరీ ని శనివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. అందోల్ నియోజక వర్గాన్ని ఎడ్యుకేషనల్, హెల్త్ హబ్ గా తీర్చిదిద్దామన్నారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో 40 వేల ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందిస్తున్నామన్నారు. మంచి విద్యా ఆరోగ్యంతో పాటు నిరుద్యోగులకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్ ఆర్ డి డిస్టలరీ ని ఏర్పాటుచేసి ఈ పరిసర ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించిన యాజమాన్యాన్ని అభినందించారు. ఆర్‌ఆర్ డి డిస్టిలరీ పరిశ్రమ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పరిశ్రమలోని అన్ని విభాగాలను తిరిగి పరిశీలించారు. పరిసర ప్రాంతాలలో ఉన్న వారికి ఈ పరిశ్రమలో ఉపాధి కల్పించడాన్ని మంత్రి అభినందిస్తూ ఈ పరిశ్రమ మరింత విస్తరించి రానున్న రోజుల్లో మరో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహద పడాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రభుత్వం తరుపున ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్‌ఆర్ డి డిస్టలరీ ఎండి కొండల నిపుణ్ రెడ్డి, కంపెనీ డైరెక్టర్ త్రిష, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, బండ అభిలాష్ రెడ్డి, తీగల నర్సిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కి చెందిన పలువురుల కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలుర పాఠశాలలో కలుషిత అంబలితో విద్యార్థులకు అస్వస్థత

ప్రజా జ్యోతి రామయంపేట్ ఫిబ్రవరి 21 రామాయంపేట పట్టణంలోని బాలుర పాఠశాలలో పౌష్టికాహారమైన రాగి జావా తాగిన విద్యార్థులకు జావాలో పురుగులు కనిపించాయని అస్వస్థకు గురయ్యామని ఫిర్యాదు చేశారు .ఈ విషయంపై ప్రధానోపాధ్యాయురాలు పాఠశాలలో లేకపోవడం అత్యవసర సమావేశంలో ఉండడం అక్కడే సమావేశంలో డి ఈ ఓ విజయ కూడా ఈ విషయంపై ఆమెను ప్రశ్నించడం జరిగిందని ఈ సంఘటనపై పరిశీలనకు వచ్చిన మెదక్ జిల్లా డీఈవో విజయ విలేకరులకు తెలిపారు. ఆమె మాట్లాడుతూ శనివారం జావాలో విద్యార్థులకు పురుగులు కనిపించి అస్వస్థకు గురైన సంఘటనపై ప్రధానోపాధ్యాయురాలు స్పందించి వారిని వెంటనే ఆస్పటల్కు పంపించారని తెలిపారు తాగకుండా పారబోయించి చికిత్స చేయించారని ఈ విషయంపై విద్యార్థులు ప్రత్యేకంగా తనకు వివరించారన్నారు. ఈ సంఘటన దురదృష్టకరమని వెంటనే దీనిపై కలెక్టర్ తో కలిసి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు తాగునీరు లేక బోరు వాటర్ తాగడం వల్ల అనారోగ్యాలు గురవుతున్నామని విద్యార్థులు తెలిపారని ఆ విషయంపై వెంటనే తగినన్ని బబుల్స్ వాటర్ వేయించి విద్యార్థులకు మినరల్ వాటర్ అందించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రజని కుమారి మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ ప పాఠశాలను సందర్శించిన ఎంఈఓ ఉమారాణి

కొల్చారం (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 21: మండలంలోని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఉమారాణి హాజరై పాఠశాల యొక్క అభివృద్ధి మరియు హాజరు పట్టికను పరిశీలించారు. తల్లిదండ్రులకు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించాలని 100% హాజరు విద్యతోపాటు తరగతిలో ఫస్ట్ ఉండి విద్యార్థులు లీడర్షిప్ ను పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏగొండ , ఉపాధ్యాయులు బాల్ రాజ్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిమూర్తి శివ జయంతి మహోత్సవంలో పాల్గొన్న యువనేత సాగర్ శెట్కార్

నారాయణఖేడ్ పిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ లోని ఓంశాంతి ఆశ్రమంలో నిర్వహించిన త్రిమూర్తి శివ జయంతి మహోత్సవం లొ యువనేత సాగర్ శెట్కార్ పాల్గొని అ పరమశివుడిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత సాగర్ శెట్కార్, తొర్నల్ సర్పంచ్ సంగమేష్ పటేల్ కి సన్మానించారు.



# జిన్నారం శివాలయ నిర్మాణానికి విరాళం



## కొత్వాల్ పల్లి ఎంపీపీఎస్ పాఠశాలకు సౌండ్ బాక్స్ ల అందజేత

### మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి సహకారంతో

రేగోడు ప్రజా జ్యోతి ( ఫిబ్రవరి 21): మెదక్ జిల్లా రేగోడ్ మండలం లోని కొత్వాల్ పల్లి ప్రాథమిక పాఠశాలకు కొత్వాల్ పల్లి ఎంపీటీసీ నాగిరెడ్డి పటేల్ సుమారు పదివేల విలువచేసే సౌండ్ బాక్స్ ను పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన మౌలిక వసతులను కల్పించడంలో మా వంతు పాత్ర ఉంటుందని, పాఠశాలకు సంబంధించిన ప్రహరీ గోడ, గేటు నిర్మాణానికి గౌరవ పెద్దలతో మాట్లాడి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సరస్వతి మేడం గారు, గ్రామ సర్పంచ్ సంగమ్మ, జయరావు గారు, ఉప సర్పంచ్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కిష్టయ్య,ఉపాధ్యాయులు అంజిబాబు, మోహన్, వెంకటేశం, గ్రామ పెద్దలు సత్యనారాయణ, అంబయ్య లు పాల్గొన్నారు.

## గడ్డి లారీ దగ్ధం తప్పిన పెను ప్రమాదం



టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 21:మండల పరిధిలోని ఎల్లుపేట ప్రధాన రహదారిపై శనివారం ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కొల్చారం గ్రామానికి చెందిన (ఏడిటి) 9192 గల లారి పశువుల మేత కొరకు టేక్మాల్ మండల పరిదిలోని ఎల్లుపేట గ్రామ శివారులో పశువుల మేత 350 మోపులు నింపుకొని ప్రధాన రోడ్డుకు వెళు న్న సమయంలో ఎల్లుపేట రహదారి వద్ద లారీకి ప్రమాదవశత్తు విద్యుత్ తీగ తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్రేన్ల సహాయంతో గడ్డిని లారీ నుంచి బయటకు తోసివేసి ప్రమాదం నుండి తప్పించారు. మంటలు భారీగా చెలరేగాడంతో సుమారు కిలోమీటర్ మేర గడ్డి మొపులు రోడ్డుకు ఇరువైపులా పడేయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు రెండు లక్షల రూపాయలు నష్టం జరిగినట్లు లారి డ్రైవర్ నాగరాజు తెలిపారు.నల్లకుంట తాండకు చెందిన సేవాలాల్ యూత్ సభ్యులు జేసీబీ సహాయంతో మంటను ఆర్పారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గుమ్మడిదల 13వ వార్డు కౌన్సిలర్ మూడుచింతల నరేందర్ రెడ్డి

పటాన్ చెరు/ప్రజాజ్యోతి, (ఫిబ్రవరి 21) శివానుగ్రహంతో జిన్నారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయానికి గుమ్మడిదల మున్సిపాలిటీ 13వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మూడుచింతల నరేందర్ రెడ్డి రూ.1,11,117 విరాళం అందజేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన శివభక్తి, ఆధ్యాత్మిక చైతన్యంతో ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో భక్తుల మనోభిలాష నెరవేర్చేలా నిర్మితమవుతున్న ఈ శివాలయానికి నరేందర్ రెడ్డి విరాళం అందించడం పట్ల నిర్మాణ కమిటీ సభ్యులు, అర్చక స్వాములు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. "శివసేవే జీవసేవ" అనే భావనతో ప్రజాసేవను కొనసాగిస్తున్న నాయకులు సమాజానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఈ విరాళం ఆలయ నిర్మాణానికి మాత్రమే కాకుండా భక్తుల హృదయాలకు ఆధ్యాత్మిక వెలుగులు నింపే దివ్య కార్యమని అభివర్ణించారు. శ్రీ మహాదేవుని కృపతో ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై, జిన్నారం గ్రామం ఆధ్యాత్మిక కేంద్రమై విరాజిల్లాలని భక్తులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో శివాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, అర్చక స్వాములు, గ్రామస్థులు, భక్తులు, ఎం ఎన్ ఆర్ యువసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శివ్వంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ప్రేరణ - విజయానికి తొలి అడుగు" కార్యక్రమం



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 21: శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ మరియు గురుకులం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం "ప్రేరణ -- విజయానికి తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించడం,ఉత్తమ ఫలితాల సాధనకు మార్గదర్శనం చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు,ప్రధాన వక్తగా ఎంఎస్సీ సైకాలజిస్ట్,లైఫ్ కోచ్ శ్రీ నవనీత పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు. పరీక్షల భయం ఎలా ఏర్పడుతుంది, దాన్ని ఎలా నియంత్రించాలి,ఒత్తిడిని సానుకూల శక్తిగా ఎలా మలుచుకోవాలి వంటి అంశాలను సైకాలజికల్ దృక్పథంతో వివరించారు.అ దనంగా ఏకాగ్రత పెంపు పద్ధతులు,సమయ నిర్వహణ నైపుణ్యాలు,స్మార్ట్ స్టడీ టెక్నిక్స్,మైండ్ మ్యాపింగ్ విధానం, రివిజన్ స్ట్రాటజీస్,మెమరీ బూస్టింగ్ చిట్కాలు వంటి అనేక ప్రయోజనకర విషయాలను వివరించారు. అలాగే పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసాన్ని నిలుపుకోవడం, పాజిటివ్ థింకింగ్ అలవాటు చేసుకోవడం,లక్ష్య నిర్ధారణ మరియు కెరీర్ ఎంపికలో సరైన నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శనం ఇచ్చారు.విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేసి,ప్రాయోగిక సలహాలు అందించారు.ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందిస్తూ, ఇంటర్మీడియట్ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని,క్రమశిక్షణతో చదివి, సమయపాలన పాటిస్తూ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,స్టడీ మెటీరియల్,స్టేషనరీ సామగ్రి పంపిణీ చేసి విజయాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,ప్రధాన వక్త నవనీత,జి.యం.ఆర్ వాలంటీర్ పోచాలు,కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తికి ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలింపు



సిర్గాపూర్ ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ గ్రామంలో అల్లరి సృష్టిస్తున్న మతిస్థిమితం లేని యువకుడు మైత్రి రాజును హైదరాబాద్ లోని ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయానికి తరలించినట్లు ఎస్సై మహేష్ శనివారం తెలిపారు. నిందితుడు గత కొంత కాలంగా గ్రామస్తులను, బాటసారులను రాళ్లు, కట్టెలతో కొడుతూ భయాందోళనలకు గురిచేస్తున్నాడని ఫిర్యాదులు అందాయి. దింతో కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు కేసు నమోదు చేసి, చికిత్స నిమిత్తం అతడిని ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు ఎస్సై మహేష్ పేర్కొన్నారు.







# బృందావన్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

**- అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి**

అందోలు, ఫిబ్రవరి21, (ప్రజాజ్యోతి): జోగిపేట మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు లోని బృందావన్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కాలనీ పార్కులో ఏర్పాటుచేసిన సభలో మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు, వార్డు కౌన్సిలర్లు మర్రి అరుణ కుమారి ప్రదీప్ , అల్లే మంజుల శ్రీకాంత్, కోరబోయిన సరస్వతి లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోనే బృందావన్ కాలనీ కి మంచి పేరు ఉందని, కాలనీవాసులందరూ ఐక్యంగా ఉండి ముందుకు పోవడం అభినందనీయమన్నారు. కాలనీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు. సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, మిషన్ భగీరథ కనెక్షన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. పార్కు అభివృద్ధికి కూడా ప్రభుత్వం పరంగా నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పరుస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. మెయిన్ రోడ్డు పైన స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని కాలనీవాసులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కాలనీ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కార్యదర్శి బస్వ సత్య ప్రకాష్, మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, కోశాధికారి రవీందర్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# కళ్యాణం కమనీయం

## అమ్మా దీవించు తల్లి.. అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లికి బోనాలు

## శివసత్తుల పునకాలు . పోతురాజుల విన్యాసాలు యువకుల నృత్యాలకు మారుమోగిన రాంపూర్

కొల్చారం ( ప్రజాజ్యోతి ) పిబ్రవరి21: అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి 4వ వార్షికోత్సవం పురస్కరించుకొని కళ్యాణం కమనీయంగా సాగింది, మండలంలోని రాంపూర్ గ్రామంలో ముదిరాజుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కల్యాణోత్సవంతో పాటు హోమం ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. ముదిరాజు సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం తో పాటు భక్తులు నమ్మినవారికి కోరికలను తీర్చు పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పసుపు కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించింది మహిళలు నెత్తిన పెట్టుకొని ప్రధాన వీధుల గుండా పెద్ద ఎత్తున బోనాలను ఊరేగగించి అమ్మ వారికీ సమర్పించారు. అంతకు ముందు సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల రాంపూర్ గ్రామం పాడి పంటతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మను కోరుకున్నట్టు తెలిపారు.గత మూడు రోజుల నుంచి గ్రామంలో బంధువులు చేరుకోవడంతొ పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు సమిష్టితొ ఉత్సవాలు నిర్వహించడం సంతృప్తినిస్తుందన్నారు.గ్రామ అభివృద్ధితో పాటు పెద్దమ్మ తల్లి కృప తొ గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. వందలాదిమంది భక్తులతో బోనాల ఊరేగింపు లో పాల్గొనడం తొ కమనీయంగా మారింది. డప్పు చప్పుల్లతో ఆటపాటలతో డీజే సౌండ్ బాక్సులు ముందు యువకులు పెద్ద ఎత్తున డ్యాన్సులు చేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య. ఉప సర్పంచ్ శ్రీశైలం,ఆకుల రాజు, కోడిచనం ప్రశాంత్ ,ముదిరాజ్ రవి, ముదిరాజ్ కృష్ణ, గంగరాజు, బాలరాజు, ఆంజనేయులు,మంగమ్మ, మంద సోమశేఖర్ , నర్సింలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.





# నమ్మి మోసపోవద్దు

**ప్లాట్లు కొన్నోళ్లవారి సొమ్ము బూడిదిలో పన్నీరు అవుతుంది. అంతా బోగస్.. ఎడారిలోని ఓఎస్సీ మాదిరిగా కనుకట్టు కథలు. నారాయణఖేడ్ పరిసర ప్రాంతాల్లో వెలుస్తున్న వేయించర్ల పరిస్థితి**

కల్వ్ ర్. 21.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి.

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం పరిసరాల్లో పుట్టగొడుగుల్లో వెలుస్తున్న వెంచర్లు అమ్మకాలు పదుల సంఖ్యలో వస్తున్నాయి బినామీలతో ఒకే ప్లాట్ ఎంతోమంది అమ్మినట్లు తెలుస్తుంది.

నట్టేట్లో మునిగినటే..! ఎకరం రూ.5లక్షల నుంచిరూ.10లక్షలకు కొనుగోలు రూ.40 నుంచి రూ.60 లక్షల చొప్పున అమ్మకాలుఅనుమతులు తీసుకోకుండా అక్రమ లేఅవుట్ లో హద్దు రాళ్లతో చూపించి మోసం చేస్తున్న అక్రమార్కులు

**కొనసాగుతున్న రియల్ మాఫియా**

**(అంతా బోగస్ రిజిస్ట్రేషన్లో..?**

అక్రమ వెంచర్లు మారుపేరు నారాయణఖేడ్ పరిసరాలు మండలాలు రిజిస్ట్రేషన్ సాంపుల శాఖ సబ్-రిజిస్వారు కార్యాలయము అనుమతులు తీసుకోరు ప్రభుత్వానికి పైసా చెల్లించరు.. వ్యవసాయ భూములను కొనుగోలు చేయడం ఆ తర్వాత అడ్డగోలుగా లేఅవుట్లు వేసి ప్లాట్లు అమ్మేయడం తంతుగా మారిపోయింది. చెరువులో బర్లని తోలి కొమ్ములు బేరం చేసినట్లుగా బాధితులకు వెంచర్లు వేసి బ్రోచర్ చూసి ఏదో ఒక సర్వే నెంబర్లతో సామాన్యులను మోసం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో 40 పైన వెంచర్ల యజమానులు దొంగల ముఠా ఏర్పాటు చేసి సిండికేట్ అయ్యి అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి రియల్ దందా కొనసాగిస్తున్నారు. అద్దంలో భూతద్దం చూపించినట్లు.. పక్కనే బీదర్, నిమ్, నిజాంపేట నుంచి బీదర్ వరకు నేషనల్ హైవే రోడ్లను చూయించి అమాయకులకు మోసం చేస్తూ దందా కొనసాగిస్తున్నారు.

**అంతా బోగస్ రిజిస్ట్రేషన్ లే..?**

ఎకరం రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు కొనుగోలు రూ.40 నుంచి రూ.60 లక్షల చొప్పున అమ్మకాలు అనుమతులు తీసుకోకుండా అక్రమ లేఅవుట్ లో హద్దు రాళ్లతో చూపించి మోసం చేస్తున్న అ ్రక ్ వ ా ం ్ ు ్క ల ు నారాయణఖేడ్ అనుమతులు తీసుకోరు పభు త్వానికి పైసా చెల్లించరు.. వ్యవసాయ భూములను కొనుగోలు చేయడం ఆ తర్వాత అడ్డగోలుగా లేఅవుట్లు వేసి ప్లాట్లు అమ్మేయడం తంతుగా మారిపో యింది. చెరువులో ఐర్లని తోలి కొమ్ములు బేరం చేసిన ట్లుగా బాధితులకు వెంచర్లు వేసి బ్రోచర్ చూసి ఏదో ఒక సర్వే నెంబర్లతో సామాన్యులను మోసం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజ కవర్గంలో 40 పైన వెంచర్ల యజమానులు దొంగల ముఠా ఏర్పాటు చేసి సిండికేట్ అయ్యి అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి రియల్ దందా కొనసాగిస్తు న్నారు. అద్దంలో భూతద్దం చూపించినట్లు.. సక్కనే బీదర్, నిమ్, నిజాంపేట నుంచి బీదర్ వరకు నేషనల్ హైవే రోడ్లను చూయించి అమాయకులకు మోసం చేస్తూ దందా కొనసాగిస్తున్నారు.

సీఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ లో నాగల్ గిద్ద మండలం లోని వల్లూరులో 45 సర్వే నెంబర్ లో 30 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన బోరే పత్తి, అంజిరెడ్డి, కొత్తూరుకు చెందిన రాజు మధ్యవర్తులతో ఢిల్లీకి సంబంధించిన రియల్ వ్యాపారి వద్ద 9 వేలకు 2004లో కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన నుంచి అమాయకులను అంటగట్టి మోసం చేస్తున్నారు.. కర్పు గుత్తి గ్రామ శివారులో సర్వే సంబర్ 195/ఆ/2/1లో 6 ఎకరాలు, ఇరక్ పల్లి గ్రామ శివారులో 1962/1/1 లో 12 ఎకరాలు కొనుగోలు చేసి వెంచర్ ఏర్పాటు ఏర్పాటుచేసి అమా యకులకు అంటగట్టి మోసం చేశారు.

వీజేఆర్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ లో నాగల్ గిద్ద మండలం **కూబాతండా శివారులో సర్వే నెంబర్** 77.78,79 తెలుగు 14ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. కొనుగోలు చేసి నుంచి కోర్టులో ఇప్పటికీ కోర్టులో కేసు ఉండ డంతో బాధితులు6 మోసపోయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంగ్లి మండలంలోని సిద్ధ హర్గా గ్రామ శివారులో 30ఎకరాల భూమిని కొనుగోలు చేసి ప్రస్తుతం 15 ఎకరాలలో అనుమతి లేని వెంచర్ ఏర్పాటు చేయడంతో పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ కు నోటీసులు అందజేశారు. ఈ కంగ్లి మండలంలో భూములు కొనవద్దు. అమ్మ వద్దని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఎస్పీ ఆదేశాలతో పెద్ద పెద్ద బోర్డు లను ఏర్పాటు చేశారు. ఇక్కడ మొత్తం డబల్ రిజిస్ట్రేషన్ ఉండడంతో కొనుగోలు చేసిన వారు చాలామంది మోసపోతున్నారు. కోర్టుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయిందని పలువురు వినియోగః దారులు ఆవేదన వ్యక్తం చేశారు.

**లోటస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్:** లో సిద్ధాపూర్ మండలం గౌడ్ గాశీ శివారులో సర్వే నంబర్ అర్జునుని రైతు వద్ద 11,12 లక్షల వరకు రైతుల వద్ద కొనుగోలు చేశారు. అబ్బెంద శివారులోని 120 సర్వే నంబర్లు 30 ఎకరాలకు భూమిని కొనుగోలు చేసి 14 ఎకరాల్లో అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేయడంతో పంచాయతీ సెక్రెటరీ లోటస్ యజమాని రమేష్ కు నోటీసు అందజేశారు.

హరితవనం ఇన్ఫ్రా డెవలప్మెంట్: నాగల్ గిద్ద మండలం మొర్గి శివారులోని సర్వే నంబర్ 23 / 13.23/1 లో 40 ఎకరాల్లో భూమిని కొనుగోలు చేశారు. వెంచర్ కి దారి లేకపోవడంతో దళితుల అసైన్డ్ 2 ఎకరా భూమిని కబ్జా చేసి రోడ్లు వేశారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి నిర్ధారిం చారు. వెంచర్ లో అమాయకులకు అంటగట్టడంతో రెవెన్యూ, పోలీసు, కలెక్టర్ కార్యాలయంలో బాధితులు విద్యాదు చేసి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. భారత్ నిర్మాన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్: నారాయణఖేడ్ ముండలం (జి)హు క్రేన్ శివారులో 60 ఎకరాలు, నా గల్ గిద్ద మండలం 20 ఎకరాలు, జద్చర్లలో 30 ఎకరాల్లో భూములు కొనుగోలు చేసి వెంచర్ ఏర్పాటు చేశారు. అమాయకులకు మోసం చేసి అంటగట్ట కొనసాగుతున్న రియల్ మాఫియా అక్రమ వెంచర్లు, ఎవరి ప్లాట్లు ఎక్కడుందో తెలనక తికమకపడి మోసపోతున్నారు.

ఋగ్వేద ఇన్ఫ్రా డెవలప్మెంట్: నాగల్ గిద్ద మండలం గంగారం తాండ లోస్ 10 ఎకరాలు, కుణాతాండలో 15 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమి కొనుగోలు చేసినప్పుడు ప్లాట్లు వేసినప్పటికీ డబుల్యూ రిజిస్ట్రేషన్ చేయడంతో వినియోదారులకు తెలియడంతో కొనలేకపోతున్నారు.




**10 శాతం రిజర్వ్ స్థలాలు మాయం..**

ఎక్కడైనా వెంచర్లు వేస్తే వెంచర్ పూర్తి విస్తీర్ణంలో 10 శాతం స్థలాన్ని ప్రజాప్రయోజనాల కోసం కేటాయింపు చేయాలి. ఎకరం భూమి లక్షలు పలుకుతుండడం. అంకణం విలువ లక్షలు పలుకుతుండడంతో అక్రమంగా వెలుస్తున్న లేఅవుట్ల రిజర్వు స్థలాలు అన్నవి ఎక్కడ కూడా కనిపించడం లేదు, రిజర్వు స్థలాలు కేటాయింపు చేస్తున్నట్లుగా చూపిస్తూ ఆ తర్వాత వాటిని కూడా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసి అమ్మేస్తున్నారు. 10 శాతం రిజర్వ్ స్థలాలపై పంచాయతీ పాలకులు, అధికార యంత్రాంగం దృష్టి సారిస్తే ఇక్కడ పదుల సంఖ్యలో ఎకరాల భూమి పంచాయతీకి అస్తిగా ఏర్పడుతుంది. రిజర్వ్ స్థలాలు పంచాయతీ పేరున రిజిస్ట్రేషన్ చేయకుండా వెంచర్ లోని అన్ని ప్లాట్లు కనీసం నిబంధనలు కూడా పాటిం చకుండా అమ్మేస్తున్న తీరుతో పంచాయతీకి వచ్చే కోట్ల ఆస్తికి సైతం గండి పడుతుందన్నది అధికారుల గుర్తించడం లేదు. ప్రత్యేక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసి వెంచర్లు కొంటున్న కొనుగోదారులు మోసపోకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు మోసపోయిన వారు ప్రభుత్వానికి అధికారులకు కోరుచున్నారు